తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

వరంగల్ - ఆదిలాబాద్

హన్మకొండ | జనగాం | ములుగు | నిర్మల్ | మంచిర్యాల
ప్రొ॥ జయశంకర్ భూపాలపల్లి | కొమురం భీం ఆసిఫాబాద్
మహబూబాబాద్

గురువారం
4 జూన్ 2026

పేజీలు - 8

## ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక గ్రామ, వార్డు సభలను విజయవంతం చేయాలి

- ప్రజల భాగస్వామ్యంతో కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించాలి
- జిల్లా కలెక్టర్ భోర్కడే హేమంత్ సహదేవరావు



**ములుగు ప్రతినిధి, జూన్ 03(జనంసాక్షి) :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న "ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక" 99 రోజుల కార్యాచరణలో భాగంగా నిర్వహించనున్న గ్రామ, వార్డు సభలను విజయవంతం చేసేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ భోర్కడే హేమంత్ సహదేవరావు ఆదేశించారు. జూన్ 4, 6, 8, 10 తేదీలలో నిర్వహించనున్న గ్రామ, వార్డు సభల ఏర్పాట్లపై బుధవారం జిల్లా అధికారులు, మండల ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు, తహసీల్దార్లు, మున్సిపల్ కమిషనర్, సంబంధిత శాఖల అధికారులతో టెలికాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు.

వార్త మెయిన్ 7లో

## ప్రజల నమ్మకాన్ని నిలబెట్టడమే డాక్టర్ల పాత్ర

- రాష్ట్ర మంత్రి కొండా సురేఖ
- ఎంజీఎం సమస్యల పరిష్కారానికి అభివృద్ధి కమిటీ సమీక్ష



**వరంగల్ ఎంజీఎం, జూన్ 03 (జనంసాక్షి):** ఎంజీఎం ఆసుపత్రిలో నెలకొన్న మౌలిక వసతులు, సిబ్బంది కొరత, వైద్య పరికరాల అవసరాలు, ఆరోగ్యశ్రీ రివాల్వింగ్ ఫండ్, నర్సింగ్ పాఠశాల భవనం, సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ప్రారంభానికి అవసరమైన ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధ్యక్షతన బుధవారం నిర్వహించిన ఎంజీఎం అభివృద్ధి కమిటీ సమావేశంలో విస్తృతంగా చర్చించారు.సమావేశంలో రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, కాకతీయ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ చైర్మన్ ఇనుగాల వెంకటరామిరెడ్డి, హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్ తదితరులు పాల్గొన్నారు.

వార్త మెయిన్ 7లో

## కొనుగోలు కేంద్రాల నుంచి ధాన్యాన్ని వెంటవెంటనే

# గోదాములు, మిల్లులకు తరలించాలి

- అదనపు వాహనాలని ఏర్పాటు చేయండి
- రవాణా ప్రక్రియ వేగవంతం కావాలి
- ఎక్కువ ధాన్యం నిల్వ లు ఉన్న కేంద్రాల మీద ప్రత్యేక దృష్టి
- జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ



**జనగామ ప్రతినిధి, జూన్ 3(జనంసాక్షి):** జిల్లా లో ధాన్యం కొనుగోలు, రవాణా ప్రక్రియ తుది దశ కి చేరుకున్న నేపథ్యంలో... అధికారులు మరింత పర్యవేక్షణ చేస్తే త్వరగా కొనుగోలు కేంద్రాలలో ఉన్న ధాన్యం మిల్ లకు రవాణా అవుతుందని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అన్నారు. జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో ధాన్యం కొనుగోళ్ల పురోగతిపై అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బెన్షాలోంతో కలిసి జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సంబంధిత అధికారులతో బుధవారం సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... అవసరమైన చోట అదనపు వాహనాలు, హమాలీలను అందుబాటులో ఉంచి కొనుగోళ్లు, రవాణా ను వేగవంతం చేయాలన్నారు. ఇప్పటివరకు (29187) రైతుల వద్ద నుంచి (1,82,235) మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయగా, అందులో ఇప్పటికే (1,76,004) మెట్రిక్ టన్నులను మిల్లులకు తరలించడం జరిగిందని, అలాగే (27181) మంది రైతుల ఖాతాల్లోకి రూ. 337 కోట్లు జమ చేయడం జరిగిందన్నారు. అదే విధంగా (1,46,263) మెట్రిక్ టన్నులు కొనుగోలు చేసిన ధాన్యం వివరాలను ఓపీఎంఎస్ లో నమోదు చేయడం జరిగిందని, మొత్తం (572) మంది హమాలీలు ఉన్నారన్నారు. మిల్లులకు వచ్చే ధాన్యాన్ని మరింత మంది హమాలీలను పెట్టుకొని, త్వరగా దిగుమతి అయ్యేలా అధికారులు పర్యవేక్షించాలన్నారు. రవాణా, గోదాముల నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. ఎక్కువ ధాన్యం ఉన్న కేంద్రాలను తహసీల్దార్ లు సందర్శించి వెంటనే రవాణా ప్రక్రియ త్వరగా కావాలని కలెక్టర్ ఇచ్చిన ఆదేశాల మేరకు తహసీల్దార్ లు ఆయా కేంద్రాలను పర్యవేక్షణ చేస్తూ.. కావాలిసిన వాహనాలను, హమాలీ లను ఏర్పాటు చేస్తున్నారు ఈ సమావేశంలో డీఆర్డీవో భాస్కర్, డీఎంఓ రామకృష్ణ, పౌరసరఫరాల సంస్థ డీఎం హతిరామ్, డీసీఎస్ఓ సురేష్ రెడ్డి, రవాణా శాఖ అధికారి శిల్ప,వ్యవసాయ శాఖ అధికారి అంబికా సోనీ, ఇతర సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## అర్ధరాత్రి గిరిజన మహిళపై దాడి!

**డోర్నకల్, జూన్ 3 (జనం సాక్షి) :** మహిళల రక్షణకు ప్రభుత్వాలు,అధికార యంత్రాంగం కట్టుదిట్టమైన చర్యలు చేపడుతున్న అక్కడక్కడ మహిళలపై దాడులు,అఘాయిత్యాలు వెలుగు చూస్తున్నాయి.మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ మండలం బూరుగుపాడు శివారు దుబ్బతండ గ్రామంలో ఓ గిరిజన మహిళపై దాడి జరిగిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.బాధితురాలి సంబంధీకుల కథనం ప్రకారం మంగళవారం అర్ధరాత్రి ఓ వ్యక్తి బాధితురాలిపై అఘయిత్యం,దాడికి పాల్పడ్డట్లు ఆరోపిస్తున్నారు. పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

## ధాన్యం బస్తాలు దొంగిలించిన

# దొంగల అరెస్టు

- దొంగలలో ముగ్గురు మైనర్లు
- ఏసిపి సతీష్ బాబు

వార్త మెయిన్ 7లో

# ప్రీ ప్రైమరీ ఇన్స్ట్రక్టర్ ఆయాల నియామకం కోసం దరఖాస్తు చేసుకోవాలి



**స్టేషన్ ఘన్పూర్, జూన్ 03 ( జనం సాక్షి ) :**మండలంలోని చాగల్ ప్రాథమిక పాఠశాల, మీది కొండ ప్రాథమిక పాఠశాల, తాటికొండ పాఠశాలలో బోధించుటకు ప్రీ ప్రైమరీ ఇన్స్ట్రక్టర్, ఆయాల నియామకం కోసం దరఖాస్తు చేసుకోవాలనిమండల విద్యాశాఖ అధికారి జి కొము రయ్య తెలి పారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనగాం జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం 2026-27విద్య సంవత్సరంనకు గాను మండలంలో నూతనంగా చాగల్, మీదికొండ, తాటికొండ మూడు ప్రాథమిక పాఠశాలలో పూర్వ ప్రాథమిక తరగతులు (ప్రీ ప్రైమరీ)నిర్వపించడానికి ప్రభుత్వం నుండి అనుమతి వచ్చిందని ఈ మూడు పాఠశాలల్లో తాత్కాలిక పద్ధతిన ప్రతి పాఠశాలకు ఒక ప్రీ ప్రైమరీ ఇన్స్ట్రక్టర్,ఒక ఆయా పోస్టుకు మహిళా అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానించడం జరుగుతుందని అన్నారు.ఇన్స్ట్రక్టర్ ఉద్యోగానికి అప్లై చేసే అభ్యర్థులు కనీసం ఇంటర్మీడియట్ (10o2)పాసై ఉండాలని,ఎలిమెంటరీఎడ్యుకేషన్ ట్రైనింగ్ లో విద్యార్హతలు, ప్రాథమిక విద్యా బోధ నలో అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఉంటుం ద నీ అలాగే ఆయా పోస్ట్ కి అప్లై చేసే అభ్యర్థులు కనీసం ఏడవ తరగతి పాస్ అయ్యి ఉండాలనీ ఆసక్తి గల అభ్యర్థులు ఎంపిక చేసిన మూడు పాఠశాలలో ఈనెల 5వ తేదీ సాయంత్రం 4 గంట ల లోపు సంబంధిత పాఠశాల హెడ్మాస్టర్ లకు దరఖాస్తులను అందజేయాలని కోరారు. ఎంపిక స్థానికత,మెరిట్ ఆధారంగా ఉంటుందని దరఖాస్తు లు సమర్పించేటప్పుడు ఒరిజినల్ సర్టిఫికెట్లతో పాటు రెండు సెట్ల జిరాక్స్ ప్రతులను జత చేయవ లసిందిగా సూచించడం అయినదనీ, ఈ నోటిఫికే షన్ తేదీ నాటికి అభ్యర్థుల వయోపరి మితి 18 నుంచి 44 సంవత్సరాలు ఉండాలని, ఎస్సీ ఎస్టీల కు ఐదు సంవత్సరాలు, ఎక్స్ సర్వీస్ పర్సన్ లకు మూడుసంవత్స రాలు,దివ్యాంగులకు10 సంవత్స రాల వయస్సు సడలింపు ఉంటుందని, ఎంపికైన బోధకులు ప్రభుత్వం నిర్దేశించిన సమయంలో సూచించిన విధంగా తప్పనిసరి శిక్షణ పొందాల్సి ఉంటుందనీ అన్నారు.నెలకు ఇన్స్ట్రక్టర్కు 8000 ఆయాకు 6000ల చొప్పున సంవత్సరానికి10 నెలల గౌరవవేతనం అందజేస్తారనీ , నియామక ప్రక్రియ జిల్లా కలెక్టర్ అధ్యక్షతన గల ఎంపిక కమిటీ నిర్వహిస్తుందనీ తెలిపారు.

# కమిషన్లకు కాంట్రాక్టర్ బలి

### ఇరువురి పాలనలో అభివృద్ధి తిరోగమనం

### ప్రజా ప్రతినిధుల గొంతు నొక్కిందెవరు



**డోర్నకల్ :3 జూన్( జనం సాక్షి )**మహబూబాబాద్ జిల్లా ,డోర్నకల్: గత 40 ఏండ్లు డోర్నకల్ అభివృద్ధి తిరోగమనంలో పయనించిందని పుర చైర్ పర్సన్ కొండేటి రాజకుమారి హరినాథ్ బాబు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.గత మున్సిపల్ పాలకవర్గ పాలనలో మాజీ ఎమ్మెల్యే మంజూరు చేయించిన 20 కోట్లులో ఏడు కోట్లు ల్యాబ్స్ అవ్వడానికి కారణమేంటని ప్రశ్నించారు.తండ్రి కూతురు కమిషన్ల కోసం ఓ కాంట్రాక్టర్ ను ఒత్తిడికి గురి చేయడంతో బలవన్మరణానికి పాల్పడ్డాడని ఆరోపించారు.గత పుర కౌన్సిల్ సమావేశాలలో నాటి కౌన్సిలర్లు ప్రజా సమస్యలు విన్నవించకుండా అడ్డుకోవడమే అభివృద్ధ అని ఆక్షేపించారు.ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ రామచంద్రనాయక్ రెండున్నర ఏళ్లలో 50 కోట్ల నిధులను పురపాలక అభివృద్ధికి మంజూరు జరిపారని తెలిపారు.ప్రతి వార్డులో రూ.కోటి నిధులు కేటాయించి మురికి కాలువలు,సిమెంటు రోడ్లు పూర్తిస్థాయిలో నిర్మించినట్లు వెల్లడించారు.వైస్ చైర్ పర్సన్ మాద లావణ్య శ్రీనివాస్, కౌన్సిలర్లు హేమలత,ప్రమీల,పట్టణ ఉపాధ్యక్షుడు ఎల్లవుల హరికృష్ణ,శీలం శ్రీనివాస్,మేకల రామారావు,మున్నా,రమేష్ తదితరులున్నారు.

# విద్యుత్ వినియోగదారుల సమస్యలు తక్షణ పరిష్కారం

### వినియోగదారుల ఫోరం చైర్మన్ వేణుగోపాలచారి



**ఏటూరునాగారం,జూన్ 03(జనంసాక్షి).**విద్యుత్ వినియోగదారులకు తక్షణ పరిష్కారం కోసమే విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదికను ఏర్పాటు చేసినట్లు సీజీఆర్ఎఫ్(విద్యుత్ విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక) చైర్మన్ వేణుగోపాలచారి తెలిపారు. బుధవారం మండల కేంద్రంలోని విద్యుత్ సబ్ స్టేషన్లో వినియోగదారుల ఫోరం వేదికలో వినియోగదారుల నుంచి ఫిర్యాదులను స్వీకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యుత్ అధికారులు వినియోగదారుల సమస్యలను పట్టించుకోకపోతే ఫోరంకు ఫిర్యాదు చేయాలన్నారు. గ్రామాల్లో విద్యుత్ స్తంభాలు తీసివేయడం, కొత్తవి మార్చడం, మీటర్ల ను అమర్చడం, బిల్ అధికంగా రావడం వంటి సమస్యలను మా ఫోరం సమస్యలను పరిష్కరిస్తోంది. ఏటూరునాగారం మండల కేంద్రంలో ప్రధాన రోడ్డు వెంట ఉన్న స్తంభాలు కొత్తవి వేయాలని, తీగలను అమర్చాలని పలువురు ఫిర్యాదు చేశారన్నారు. దీనిపై అధికారులను ఆదేశించి స్తంభాలను నూతనంగా అమర్చాలని ఆదేశాలు ఇచ్చామన్నారు. 1912 నంబర్ కు కూడా సమాచారం అందజేసి సమస్యలను పరిష్కరించుకోవచ్చు అన్నారు. 33 కేవీలైన్స్లో కూడా లూజు లైన్స్ ఉన్న ప్రాంతాల్లో కొత్తవి పోల్స్ వేసేందుకు అధికారులు చర్యలు తీసుకుంటారన్నారు. స్థానికంగా ఈఆర్ఓ కార్యాలయం అధికారులు బిల్లుల హెచ్చుతగ్గుల విషయాన్ని పరిష్కరించేందుకు చర్యలు చేపట్టామన్నారు. వాట్సప్లో కూడా ఫిర్యాదు చేసే అవకాశాలను కల్పించామన్నారు. వెనుకబడిన ప్రాంతాలు కావడంతోపాటు గాలి దుమారాలు వచ్చే ప్రాంతం కావడంతో ఇక్కడ వాటిని తట్టుకునేందుకు 200 కిలోల బరువు ఉన్న సిమెంట్ పోల్స్ను ఏర్పాటు చేయడం కోసం ఇప్పటికే సీఎండీ ద్వారా అమనుతి వచ్చిందని, త్వరలోనే గాలి దుమారాలను తట్టుకునే పోల్స్ వేస్తారని ఫోరం చైర్మన్ వేణుగోపాలచారి తెలిపారు. అంతేకాకుండా విద్యుత్ శాఖలో పనిచేసే అధికారులు వినియోగదారులు చెప్పిన ఫిర్యాదును పట్టించుకోకపోతే వాటిని వెంటనే పరిష్కరిస్తూ వినియోగదారుడికి న్యాయం చేస్తామన్నారు. సంబంధిత అధికారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫైనాన్స్ సభ్యుడు దేవేందర్, ఇండిపెండెంట్ సభ్యుడు రామారావు, డీఈ పురుషోత్తం, ఏడీఈ ఉమారావు, సబ్ ఇంజనీర్లు, ఏఈలు, లైన్ ఇన్స్పెక్టర్లు, లైన్మెన్లు పాల్గొన్నారు.

# ఖబ్రస్తాన్ స్థలాన్ని ఆక్రమించుకున్న వారి పై చర్యలు తీసుకోవాలి

### తహసిల్దార్, ఎస్సైకు ఫిర్యాదు చేసిన లింగాపురం ముస్లింలు



**చెన్నారావుపేట, జూన్ 3 ( జనం సాక్షి):** ఖబ్రస్తాన్ స్థలాన్ని ఆక్రమించుకున్న వారిపై తగిన చర్యలు తీసుకోవాలని లింగాపురం గ్రామ ముస్లింలు మహమ్మద్ యాకూబ్ పాషా, మహమ్మద్ పాషా, హమీద్ లు డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం చెన్నారావుపేట తహసిల్దార్ మహమ్మద్ ఆబిద్ అలీ, చెన్నారావుపేట ఎస్సై రాజేష్ రెడ్డి లకు ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లింగాపురం గ్రామ శివారులో ఐదు గుంటలలో ముస్లింల ఖబ్రస్తాన్ స్థలం ఉందన్నారు. ముస్లింలు చనిపోతే ఈ స్థలంలోనే ఖననం చేస్తారన్నారు. ఖబరస్తాన్ స్థలాన్ని అదే గ్రామానికి చెందిన వరంగటి కుమారస్వామి, డిప్యూటీ తహసిల్దార్ గా పనిచేసున్న తన కుమారుడు అశోక్ కుమార్ లు అక్రమంగా ఆక్రమించుకొని చుట్టూ ప్రహరీ గోడను నిర్మించారన్నారు. కనీసం ఎవరైనా ముస్లింలు చనిపోతే ఖబరస్థాన్ కు తీసుకు వెళ్లి ఖననం చేయడానికి దారిని లేకుండా చేసి చుట్టూ ప్రహరీని నిర్మించారని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే ఖబరస్తాన్ స్థలాన్ని ఆక్రమించుకొని దారి లేకుండా చేసిన తండ్రి కొడుకులు కుమారస్వామి, అశోక్ కుమార్ ల పై తగిన చర్యలు తీసుకొని న్యాయం చేయాలని వారు కోరారు.

# ప్రైవేట్ స్కూల్లో కాకుండా ప్రభుత్వ బడిలోనే చదవించాలి



**నేరడిగొండ జూన్3(జనంసాక్షి):**ప్రతి పిల్లల తల్లిదండ్రులు ప్రైవేట్ స్కూల్లో కాకుండా సకల సౌకర్యాలు ఉన్న బడిలోనే చదవించాలి మండల కేంద్రంలోని జడ్పీ హెచ్ఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పద్మ పేర్కొన్నారు. బుధవారం రోజున జడ్పీ హెచ్ఎస్ పాఠశాలలో గ్రామ సభ,బడిబాట ర్యాలీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు పద్మ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలోనే చదివించాలని,అనుభవమున్న ఉపాధ్యాయులతో విద్యాబోధన నేర్పిస్తున్నామని అన్నారు. నేరడిగొండ సర్పంచ్ ఏలేటి నీలిమ రవీందర్ రెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే కృషి వలన వచ్చే సంవత్సరం నుండి పబ్లిక్ స్కూల్ గా మారబోతుందని,నర్సరీ నుండి 12వ తరగతి వరకు ఇంగ్లీష్ మీడియంగా ఆధునికరిచడం జరుగుతుందని అన్నారు. కావున మండల ప్రజలు ప్రైవేట్ పాఠశాలలో కాకుండా సకల సౌకర్యాలు ఉన్న ప్రభుత్వ పాఠశాలలోనే చదివించాలని కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఏలేటి నీలిమ రవీందర్ రెడ్డి ఉప సర్పంచ్ గోతి గులాబ్ సింగ్ వార్డు సభ్యులు సాబ్లే సంతోష్ సింగ్ అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ గంగామణి ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

### ప్లాస్టిక్ రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి: అడవి క్షేత్ర అధికారి

**నెన్నెల్, జూన్ 3( జనం సాక్షి)**ప్లాస్టిక్ రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా కృషి చేయాలని అడవి క్షేత్ర అధికారి పి. దయాకర్ పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన - ప్రగతి ప్రణాళికలో భాగంగా అటవీ శాఖ ఆధ్వర్యంలో కుష్నేపల్లి రేంజ్ కార్యాలయంలో బుధవారం ప్లాస్టిక్ సేకరణ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్లాస్టిక్ వినియోగం వల్ల వాయు, భూమి కాలుష్యం పెరగడంతో పాటు క్యాన్సర్ వంటి వ్యాధులు వ్యాప్తి చెందే ప్రమాదం ఉందని అన్నారు. అవసరమైతే తప్ప ప్లాస్టిక్ను ఉపయోగించవద్దని ప్రజలకు సూచించారు. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి పర్యావరణ పరిరక్షణకు అందరూ సహకరించాలని కోరారు.ప్లాస్టిక్ నిషేధంపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు అటవీ శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. అడవులు, వన్యప్రాణుల సంరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ప్రవీణ్ మహేష్, శంకర్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



# బాధిత కుటుంబాలకు పరామర్శ

### బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కత్తి స్వామి



**గూడూరు,జూన్03(జనం సాక్షి):** ఇటీవల కేసముద్రం మండలం కల్వల గ్రామానికి చెందిన వ్యవసాయ మార్కెట్ చైర్మన్ గంట సంజీవ రెడ్డి సోదరుడు గంట ప్రభాకర్ రెడ్డి ఆకస్మికంగా మృతి చెందగా బుధవారం వారి స్వగృహానికి కుటుంబ సభ్యులను పరామర్శించి, అయన చిత్రపటానికి పూలమాలలు వేసి,ఘన నివాళులు అర్పించిన బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కత్తి స్వామి. అనంతరం అనంతరం గూడూరు మండలం బోల్లేపల్లి ఎస్సి కాలానికి చెందిన వసుకుల ఎల్లమ్మ అనారోగ్యంతో మృతి చెందగా బుధవారం వారి ఇంటికి వెల్లి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపి వారికీ మనోధైర్యాన్ని కల్పించిన బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కత్తి స్వామి ఆయనతో పాటు పరామర్శించిన వారిలో వరంగల్ ఓబిసి చైర్మన్ ఓర్సు తిరుపతి, వెంగంపేట ఉప సర్పంచ్ కట్ల భవాని విష్ణు, గూడూరు మండల నాయకులు హెచ్ శివ, గుగులోత్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారిని ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే పెద్ది



**చెన్నారావుపేట, జూన్ 3 ( జనం సాక్షి):** చెన్నారావుపేట నంబర్ వన్ కాలనీకి చెందిన గ్రామ బిఆర్ఎస్ పార్టీ కార్యకర్త సాదు రాజు –రాధిక దంపతుల కుమార్తె అక్షయ ప్రియ నూతన వస్త్ర ఫల పుష్పాలంకరణ కార్యక్రమం బుధవారం జరిగింది. ఈ కార్యక్రమంలో నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి పాల్గొని చిన్నారికి తన ఆశీర్వాదాన్ని అందించారు.ఈ కార్యక్రమంలో చెన్నారావుపేట సొసైటీ డైరెక్టర్ జంగిలి రాజు, మాజీ జెడ్పి కోఆప్షన్ సభ్యులు మహమ్మద్ రఫీ, కుసుమ నరేందర్, సాధు నర్సింగరావు, నర్సెట సాంబయ్య, గ్రామ బిఆర్ఎస్ నాయకులు పైస సారంగం, పసునూరి స్వామి, పందిర్ల రాజేందర్, జంగిలి రాజేష్, మట్టెవాడ ఇస్మాయిల్, జంగిలి కుమారస్వామి, అందె లింగమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ .మున్సిపల్ చైర్మన్ అప్పాల కావ్య గణేష్



**నిర్మల్ టౌన్, జూన్ 3: (జనం సాక్షి)** నిర్మల్ పట్టణంలోని 1వ వార్డు గాంధీనగర్ కాలనీలో ఇం దిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమాన్ని నిర్మల్ మున్సిపల్ చైర్పర్సన్ అప్పాల కావ్య గణేష్ చక్రవర్తి, స్థానిక కౌన్సిలర్ కత్తి నరేందర్ బుధవారం ప్రారం భించారు.ఈ సందర్భంగా చైర్పర్సన్ కావ్య గణేష్ చక్రవర్తి మాట్లాడుతూ, మహిళల సంక్షేమం మరియు ఆర్థిక సాధికారతకు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తూ పలు సంక్షేమ పథకాలను అమలు చేస్తోందన్నారు. మహిళలు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ కార్యక్రమాలు, పథకాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా మరింత అభివృద్ధి చెందాలని సూచించారు .ఈకార్యక్రమంలో కౌన్సిలర్ కత్తి నరేందర్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, మెప్మా ఆర్పీలు రమ, శ్రీవాణి, వార్డు ఆఫీసర్ రాజు, నాయకులు మదిరే లింగన్న, మొగిలి రాజేష్, బొమ్మెడ రాజేష్, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఎరువులు విత్తనాల షాప్ లను తనిఖీ చేసిన మండల టాస్క్ ఫోర్స్ బృందం



**తాండూర్, జూన్ 03( జనం సాక్షి)**రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు మాత్రమే విక్రయించాలని జిల్లా వ్యవసాయ అధికారిని సురేఖ అన్నారు. తాండూరు మండలంలోని విత్తనాలు, ఎరువుల దుకాణాలను మండల స్థాయి టాస్క్ ఫోర్స్ బృందం తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎరువులు, విత్తనాల నిల్వలు, స్టాక్ రిజిస్టర్లు, కొనుగోలు మరియు విక్రయ ఇన్వాయిసులు, లైసెన్సులు మరియు ఇతర సంబంధిత రికార్డులను సమగ్రంగా పరిశీలించారు. ఈ సందర్భంగా డీలర్లకు పలు సూచనలు చేయడం జరిగింది. రైతులకు ఎరువులను నిర్ణీత గరిష్ఠ చిల్లర ధర ( ఎమ్మార్పీ) కంటే అధిక ధరకు విక్రయించడం, నకిలీ లేదా అనధికారిక పత్తి విత్తనాలను విక్రయించడం వంటి చర్యలకు పాల్పడినట్లయితే సంబంధిత చట్టాల ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు లైసెన్సులు రద్దు చేయబడతాయని హెచ్చరించారు. అలాగే ఎరువులు, విత్తనాలను కేవలం ఎమ్మార్పీ ధరలకే విక్రయించాలని, ప్రతి విక్రయానికి రైతులకు తప్పనిసరిగా రశీదులు జారీ చేయాలని, స్టాక్ బోర్డులను ప్రదర్శించాలని, స్టాక్ రిజిస్టర్లు, ఇన్వాయిసులు మరియు ఇతర రికార్డులను సక్రమంగా నిర్వహించాలని డీలర్లకు సూచించారు. ఈ తనిఖీలలో జిల్లా వ్యవసాయ అధికారి సురేఖ , సహాయ వ్యవసాయ సంచాలకులు బెల్లంపల్లి రాజు నరేందర్ , మండల వ్యవసాయ అధికారి సుష్మా , మరియు పోలీస్ డిపార్ట్మెంట్ పాల్గొన్నారు.

# కార్మికుల సమస్యలపై పోరాట తీర్మానాలు



**తాండూర్, జూన్ 03( జనం సాక్షి)**మంచిర్యాల జిల్లా :తాండూరు మండలంలోని కొత్తపల్లి గ్రామంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం, మంచిర్యాల జిల్లా 3 వ మహాసభలు బెల్లంపల్లి పట్టణంలో ఈనెల 7,8 తేదీల్లో జయప్రదం చేయాలని పాంప్లెట్స్ విడుదల చేయడం జరిగినది, ఈ సందర్భంగాదాగం రాజారాం సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి మరియు వేల్పుల శంకర్ తాండూర్ మండల వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షులు మాట్లాడుతూఈ మాసభలో గతంలో చేసిన పోరాటాలపై భవిష్యత్తులో చేయబోయే వివిధ ఉద్యమాలపై చర్చించి. భవిష్యత్తు ప్రణాళికలు రూపొందించి. వ్యవసాయ కార్మికుల హక్కుల అమలు కోసం ప్రభుత్వాలపై ఒత్తిడి పెంచుతాము,రెండు రెక్క లే ఆస్తిగా. చెమట చుక్కలే పెట్టుబడిగా. గొడ్డు చాకిరి చేసి సమాజానికి తిండి అందిస్తున్న శ్రామిక వ్యవసాయ కార్మికులు రోజురోజుకు ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాల వలన ఉన్నవారు. లేనివారు అనే అంతరాలు రోజురోజుకు పెరుగుతున్నాయి. ఆకలి. దరిద్రం. నిరుద్యోగ్యం పెరుగుతున్నవి వ్యవసాయ కార్మిక సంఘాలు కార్మికులు సాధించు కున్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం స్థానంలో నూతనంగా"వి .బి .జి. రాంజీ పథకం తీసుకురా వడంతో కార్మికులకు నష్టం కలిగిస్తుంది నష్టం కలిగిస్తుంది వ్యవసాయ కార్మికులకు"తిండిన్న పెట్టండి పనినైనా చూయించండి "అనిమంచి రాల జిల్లా వ్యాప్తంగా అనేక ప్రజా ఉద్యమాలు నిర్వహించి ప్రభుత్వాలపై ఒత్తిడి పెంచింది అలాగే ప్రభుత్వాలు వ్యవసాయ కూలీలకు ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చాలి వ్యవసాయ కార్మికులను మరింత చైతన్యపరిచి సమస్యలు పరిష్కారం కావడానికి భవిష్యత్తులో ఉద్యమాలను ఉధృతం చేస్తాము,ఈ కార్యక్రమంలో పట్నపురి నాగయ్య, లచ్చక్క, తంగెడపోసు, నాయిని నారాయణ, లక్ష్మి, కోయ లక్ష్మి, కమ్మరి రోజా, చింతకుంట్ల లచ్చయ్య, సిహెచ్ శైలు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ నిర్మూలనలో యువత కీలకపాత్ర వహించాలి - ఇంచార్జ్ ప్రిన్సిపాల్ బంటు కవిరాజు




**తొర్రూరు, జూన్ 3 (జనం సాక్షి ):**ప్లాస్టిక్ నిర్మూలనలో యువత కీలకపాత్ర వహించి పర్యావరణ సుస్థిరత సాధించాలని కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపాల్ బంటు కవిరాజు అన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల, నెల్లికుదురులో కాలుష్య నియంత్రణ మండలి (పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ) మరియు జాతీయ సేవా పథకం (ఎన్ ఎస్ ఎస్) సంయుక్త ఆధ్వర్యంలో "ప్లాస్టిక్ నిర్మూలన – పర్యావరణ సుస్థిరత సాధించడంలో యువత పాత్ర" అనే అంశంపై వ్యాసరచన, క్విజ్, ఉపన్యాస పోటీలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపాల్ బంటు కవిరాజు, కాలుష్య నియంత్రణ మండలి మహబూబాద్ నోడల్ ఆఫీసర్ మాలోత్ సుభాష్ లు మాట్లాడుతూ, ప్లాస్టిక్ వినియోగం వల్ల పర్యావరణానికి కలుగుతున్న నష్టాలను వివరించారు. పర్యావరణ పరిరక్షణలో యువత కీలక పాత్ర పోషించాలని, ప్లాస్టిక్ రహిత సమాజ నిర్మాణానికి ప్రతి విద్యార్థి కృషి చేయాలని సూచించారు. భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన పర్యావరణాన్ని అందించాలంటే ఇప్పటి నుంచే ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలని సూచించారు. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. అనంతరం మీూ జిల్లా కన్వీనర్ మర్సకట్ల అనిల్ కుమార్ మాట్లాడుతూ, ప్లాస్టిక్ కాలుష్యం ప్రపంచవ్యాప్తంగా తీవ్రమైన సమస్యగా మారిందని, పర్యావరణ సుస్థిరత సాధనలో యువత బాధ్యతాయుతంగా వ్యవహరించాలని తెలిపారు. విద్యార్థులు తమ కుటుంబాలు, గ్రామాలు మరియు సమాజంలో ప్లాస్టిక్ నిర్మూలనపై అవగాహన కల్పించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన, క్విజ్ మరియు ఉపన్యాస పోటీలలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు మరియు ప్రశంస పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ పి. వెంకటేశ్వర్లు, ఎన్జిసి రిసోర్స్ పర్సన్ హాట్కర్ సూర్యకిరణ్, అధ్యాపకులు నాగేశ్వరరావు, శ్రీనివాస్, రామ్మూర్తి, సుధాకర్, మహేందర్, రఘురాం, బాబు, యాకన్న, సుభాష్ అధ్యాపకేతర బృందం శ్రావణ్, ప్రదీప్, లక్ష్మణ్, గౌరీ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# పక్కా యాక్షన్ ప్లాన్‌తో గ్రామ, వార్డ్ సభలు

### జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా



**జనగామ ప్రతినిధి,జూన్ 3(జనంసాక్షి):** సభల్లో తెలియజేయాలిసిన అంశాల పైన అధికారులకు పవర్ పాయింట్ ప్రజెంటెషన్ ద్వారా అవగాహన.జిల్లా, మండల, గ్రామ స్థాయి అధికారులు సమన్వయముగా పని చేయాలి.ఓటరు జాబితా, పంటల మార్పిడి, పారిశుద్యం తదితర అంశాల మీద ప్రజలకు విస్తృత అవగాహన.ప్రభుత్వం ప్రతిష్టత్మకంగా చేపట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా గురువారం నుండి నిర్వహించనున్న గ్రామ, వార్డ్ సభలను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అన్నారు. ప్రజపాలన ప్రగతి ప్రణాళిక లో భాగం గా రేపటి నుండి నిర్వహించే గ్రామ, వార్డ్ సభల ఏర్పాట్ల మీద అలాగే అవగాహన కల్పించాలిసిన అంశాల మీద వివిధ శాఖల జిల్లా మండల, గ్రామ స్థాయి అధికారులు,మండల స్పెషల్ అధికారులు, గ్రామ సభ ల స్పెషల్ అధికారుల కి జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా బుధవారం మెయిన్ కాన్ఫరెన్స్ హాల్ లో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసారు. ఈ సందర్బంగా లికలెక్టర్లి మాట్లాడుతూ….ఈ నెల 4, 6, 9, 10 తేదీల్లో రాష్ట్రవ్యాప్తంగా గ్రామ సభలు, వార్డు సభలను నిర్వహించాలన్న ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా లో గ్రామ, వార్డు సభలను పక్కాగా నిర్వహించి వివిధ అంశాల మీద ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలన్నారు . ఓటరు జాబితా సవరణ, పంటల మార్పిడి, పారిశుద్యం, వ్యర్థాల నిర్వహణ, పర్యావరణ పరిరక్షణ వంటి అంశాల పైన ప్రజలకు విస్తృత అవగాహన కలిగించాలన్నారు. భారత ఎన్నికల సంఘం సూచనల మేరకు కొనసాగుతున్న ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ గురించి ప్రజలకు స్పష్టమైన సమాచారం అందించాలన్నారు. రానున్న వర్ష కాల నేపథ్యంలో… గ్రామీణ , పట్టణ ప్రజల ఆరోగ్యం దృష్ట్యా… సీజనల్ వ్యాధుల నివారణ కోసం డ్రైనేజీ ల నిర్వహణ, వాటర్ ట్యాంక్ లను క్లీన్ గా పెట్టడం, దోమల నివారణకు డ్రై డే నిర్వహించడం, ఫాగింగ్, ఆయిల్ బాల్స్ వేయడం, శానిటేషన్ నిర్వహణ, వేడి నీరు తాగడం ఆవశ్యకత గురించి దండోరా వేయడం తదితర అంశాలు మీద సభల్లో అవగాహన కల్పించాలన్నారు. ఈ సమావేశం లో అదనపు కలెక్టర్ బెన్ షా లోం, జడ్పీ సీఈఓ రంగారావు, ఆర్డీఓ లు గోపిరామ్, కిరణ్ ప్రకాష్,ఏసీపీ భీమ్ శర్మ వివిద శాఖలకు చెందిన జిల్లా స్థాయి అధికారులు,మున్సిపల్ కమిషనర్ లు తదితరులు పాల్గొన్నారు.

# జూన్ 4, 6, 8, 10 తేదీలలో జిల్లా వ్యాప్తంగా గ్రామ సభలు పకడ్బందీగా నిర్వహించాలి

### రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు

**జనగామ ప్రతినిధి,జూన్ 3(జనంసాక్షి):** జూన్ 4, 6, 8, 10 తేదీలలో జిల్లా వ్యాప్తంగా గ్రామ సభలు, వార్డు సభలు పకడ్బందీగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన "ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక" 99 రోజుల కార్యాచరణ, పర్యావరణ వారోత్సవాల నిర్వహణతో పాటుగా గ్రామ సభల నిర్వహణపై మంగళవారం హైదరాబాదు నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు, డీజీపీ సివి ఆనంద్ లు అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ సమావేశానికి జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి డీసీపీ రాజ మహేంద్ర నాయక్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బెన్షాలోంతో కలిసి జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎస్ రామకృష్ణారావు మాట్లాడుతూ.. ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా పర్యావరణ వారోత్సవాల నిర్వహణతో పాటుగా రాష్ట్రవ్యాప్తంగా ఈ నెల 4, 6, 8, 10వ తేదీలలో గ్రామ సభలు, వార్డు సభలు నిర్వహించి, ప్రజల్లో అనేక అంశాలపై అవగాహన కల్పిస్తూ, ప్రత్యక్ష ప్రజా భాగస్వామ్యాన్ని పెంపొందించాలని సూచించారు. జూన్ నెల నుంచి ప్రారంభం కానున్న ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ా×=)పై ప్రజల్లో అవగాహన కల్పించాలని సూచించారు. అలాగే రాష్ట్రంలో రైతాంగం స్థిరమైన వ్యవసాయం కోసం పంటల మార్పిడి దిశగా మారాల్సిన ఆవశ్యకతపై అవగాహన కల్పించాలన్నారు. వర్షాకాల సన్నద్ధత, విస్తృత స్థాయి మొక్కల నాటకం, ఘన వ్యర్థాల నిర్వహణతో పరిశుభ్రమైన గ్రామాల నిర్మాణం వంటి అంశాల్లో ప్రజల్లో చైతన్యం కల్పించాలన్నారు. స్వయం సహాయక సంఘాలు, స్థానిక నాయకుల




భాగస్వామ్యంతో ప్రజల్లో చైతన్యం కల్పించడం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. అదే విధంగా డీజీపీ సివి ఆనంద్ మాట్లాడుతూ.. ప్రభుత్వ కార్యక్రమాల సమర్థవంతమైన అమలుకు అన్ని శాఖలు సమన్వయంతో పని చేసి, ప్రజలకు విస్తృత స్థాయిలో చేరువ కావాలని సూచించారు. ప్రజా సంక్షేమ కార్యక్రమాల విజయవంతమైన అమలుకు పోలీస్ శాఖతో పాటు అన్ని ప్రభుత్వ శాఖల మధ్య సమన్వయం బలోపేతం చేయాలని పేర్కొన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ అనంతరం సంబంధిత అధికారులతో లిజిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝూలి మాట్లాడుతూ.. జూన్ 4, 6, 8, 10 తేదీలలో జిల్లా వ్యాప్తంగా మండలాల వారీగా గ్రామ సభలు, వార్డు సభలు సమన్వయంతో పకడ్బందీగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఘన వ్యర్థాల నిర్వహణ, ఇంకుడు గుంతల ప్రాధాన్యత, మొక్కల పెంపకంపై చైతన్యం కల్పించే కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమాలను గ్రామ స్థాయి నుంచి మండల, జిల్లా స్థాయి వరకు అధికారులందరూ సమన్వయంతో పకడ్బందీగా నిర్వహించి, విజయవంతం చేయాలని తెలిపారు. ఈ వీడియో సమావేశంలో జెడ్పీ సీఈవో రంగా రావు, డీఏఓ అంబికా సోనీ, డీపీఓ వెంకట్ రెడ్డి, సీపీఓ చినకోట్యా నాయక్, ఇతర సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# భూ తగాదాల్లో సెటిల్‌మెంట్లు చేసేవారికి "కౌన్సిలింగ్" ఇవ్వండి

### వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్

**వరంగల్ బ్యూరో, జూన్ 03 (జనం సాక్షి)**భూతగాదాల కేసుల్లో మధ్యవర్తిత్వం వహిస్తూ సెటిల్‌మెంట్లకు పాల్పడుతూ ప్రజలను ఇబ్బందులకు గురిచేసే రౌడీ షీటర్లకు "కౌన్సిలింగ్" నిర్వహించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ స్టేషన్ అధికారులను అదేశించారు. వరంగల్ పోలీస్ కమిషనర్ బుధవారం కెయూసి పోలీస్ స్టేషన్ సందర్శించారు. ఈ ఉదయం పోలీస్ స్టేషన్‌కు చేరుకున్న పోలీస్ కమిషనర్‌కు సెంట్రల్ జోన్ డిసిపి దార కవిత, ఏసిపి నర్సింహారావు, ఇన్స్‌స్పెక్టర్ రవికుమార్ పుష్పాగుచ్చాలను అందజేసి స్వాగతం పలికాలికారు. పోలీస్ కమిషనర్ ముందుగా స్టేషన్ పరిసరాలు, స్టోర్, కేసు ప్రాపర్టీగదులు, స్టేషన్ పరిధిలోని వివిధ కేసుల్లో స్వాధీనం చేసుకున్న వాహనాలు, బాలమిత్ర పోలీస్ స్టేషన్ క్రీడా ప్రాంగణాన్ని పోలీస్ కమిషనర్ పరిశీలించారు. అనంతరం పోలీస్ కమిషనర్ స్టేషన్ సంబంధించిన రికార్డులను, రౌడీ షీటర్లు, అనుమానితుల రికార్డులను పరిశీలిస్తూ, పోలీస్ స్టేషన్ పరిధిలో యాక్టివ్‌గా వున్న రౌడీ షీటర్లు, అనుమానితులు ఎవరు, ప్రస్తుతం వాళ్ళు ఎలావున్నారు ..ఏం చేస్తున్నారు మొదలైన వివరాలను పోలీస్ కమిషనర్ స్టేషన్ ఇన్స్‌స్పెక్టర్‌ను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్బంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ తగాదాల్లో తలదూర్చే రౌడీ షీటర్లతో పాటు బెదిరింపులకు పాల్పడే వారికి ప్రత్యేక "కౌన్సిలింగ్" ఇవ్వాలని, రౌడీ



షీటర్లపట్ల సానుభూతి ధోరణి ప్రదర్శించవద్దని, యాక్టివ్‌గా వున్న రౌడీపై నజర్ పెట్టాలని, పోలీస్ స్టేషన్ పరిధిలో కమ్యూనిటీ పోలీసింగ్‌లో భాగంగా ,ముఖ్యంగా స్థానికంగా వున్న సామాజిక రుగ్మతలపై అవగాహన కార్యక్రమాలను చేపట్టాలని, విద్యా సంస్థల్లో సైబర్ నేరాలు, మత్తు పదార్థాలు, ట్రాఫిక్ నిబంధనలపై ముమ్మరంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహి ంచాలని, స్టేషన్ ఎస్.ఐలు అప్పగించిన సెక్టార్ పరిధిలో నేరాల నియంత్రించడంతో పాటు, ముందస్తూ సమాచారాన్ని సేకరించాలని పోలీస్ కమిషనర్ తెలియజేసారు. ఈ కార్యక్రమములో ఎస్.ఐలు నవీన్ కుమార్, కళ్యాణ్‌కుమర్, రాజమౌళి పాల్గోన్నారు.

# నిధులున్నా పనులు ముందుకు సాగడం లేదు

### ఉపాధి హామీ సిబ్బందిపై ఎమ్మెల్యే ఆగ్రహం

**ముధోల్, జూన్ 4 (జనం సాక్షి)**ఉపాధి హామీ పథకం కింద పానది రోడ్ల నిర్మాణ పనుల్లో అధికారులు, సిబ్బంది నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారని ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం ముధోల్ నియోజకవర్గ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో అన్ని మండలాల ఉపాధి హామీ అధికారులు, సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రతి మండలానికి రోడ్ల నిర్మాణం కోసం కోట్లాది రూపాయలు మంజూరైనప్పటికీ, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. గత రెండేళ్లుగా పానది రోడ్లపై దృష్టి పెట్టినా కేవలం 25% పనులు మాత్రమే పూర్తయ్యాయని, వర్షాకాలంలో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కనీసం 15



రోజుల్లో ఉపాధి హామీ గ్రావెల్ రోడ్ల పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. పనుల పురోగతిపై సమగ్ర నివేదిక అందజేయాలని సూచించారు. ఈ సమావేశంలో డీఆర్‌డీఏ పీడీ విజయలక్ష్మి, సంబంధిత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# కమ్యూనిటీ భవనానికి పొంచి ఉన్న ప్రమాదం

### తహసీల్దార్‌కు వినతిపత్రం :అందజేసిన సంఘం నాయకులు



**మంగపేట, జూన్ 03(జనంసాక్షి)**మంగపేట మండల కేంద్రంలోని ఎస్సీ కమ్యూనిటీ హాల్ భవనానికి ఎదురవుతున్న సమస్యలపై తెలంగాణ అంబేద్కర్ సంఘం నాయకులు బుధవారం స్థానిక తహసీల్దార్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. అంబేద్కర్ సంఘం మంగపేట మండల అధ్యక్షులు యెంపెల్లి వీరాస్వామి, ప్రధాన కార్యదర్శి బోడ రామచంద్రయ్య, సబ్ డివిజన్ అధ్యక్షులు బసరికాని హరికృష్ణ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. డ్రైనేజీ సమస్యే ప్రధాన కారణంపై అంబేద్కర్ సంఘం నాయకులు మాట్లాడుతూ... మంగపేట కేంద్రంలో జరుగుతున్న అభివృద్ధి పనుల్లో భాగంగా సెంట్రల్ లైటింగ్ సిస్టమ్, గోదావరి కరకట్టకు రోడ్డు నిర్మించారని తెలిపారు. అయితే, ఈ నిర్మాణాల వల్ల సరైన డ్రైనేజీ వ్యవస్థ లేకుండా పోయిందని స్వల్ప వర్షం పడినా కూడా నీరంతా కమ్యూనిటీ హాల్ ఆవరణలోనే నిలిచిపోతోంది అని వారు ఆవేదన వ్యక్తపరిచారు. దీనివల్ల భవనం పునాదులు బలహీనపడి, ఎప్పుడైనా కూలిపోయే ప్రమాదం పొంచి ఉంది. అధికారులు తక్షణమే స్పందించి రక్షణ చర్యలు చేపట్టాలి అని అన్నారు. ఈ సమస్యపై తెలంగాణ అంబేద్కర్ సంఘం నాయకులు ?తహసీల్దార్ తోట రవీందర్ కు వినతి పత్రం అందించగా ఆయన సానుకూలంగా స్పందించి సంబంధిత అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి, సమస్య పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు పాల్గొన్నారు.

# ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ పాలకవర్గం నియామకం

- చైర్మన్ ప్రియాంక, వైస్ చైర్మన్ బండి జనార్దన్‌లు బాధ్యతల స్వీకరణ

**వరంగల్ బ్యూరో, జూన్ 03 (జనం సాక్షి)** వరంగల్ నగరంలోని ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ నూతన పాలకవర్గం నియమించ బడింది. ఈ మేరకు ఉన్నత శ్రేణి కార్యదర్శి ఆర్. మల్లేశం బుధవారం తెలిపారు. వ్యవసాయ మార్కెట్ చైర్మన్ గా ఎర్ర ప్రియాంక, వైస్ చైర్మన్ గా బండి జనార్ధన్,



సభ్యులుగా గాదరబోయిన రాజు, కందుకూరి చందర్, చల్లా వాసుదే వరెడ్డి, గొడుగు బిక్షపతి, బాదవత్ నరసింహ నాయక్, ఆకుల రుద్ర ప్రసాద్, బొడ్డు ప్రదీప్, కత్తి సంపత్, ఎండి సబేరా, అచ్చ నాగరాజు, దుగ్యాల గోపాలరావు, గజ్జల శ్యాంసుందర్, మార్కెటింగ్ అధికారి హసన్మర్తి, సహాయ సంచాలకులు వ్యవసాయ శాఖ వరంగల్, గ్రేటర్ మేయర్ మొత్తం 18 మంది పాలకవర్గంగా నియమించబడ్డారు. ఈ సందర్భంగా చైర్మన్గా ఎర్ర ప్రియాంక, వైస్ చైర్మన్గా బండి జనార్దన్ లు సభ్యుల, ఉద్యోగుల సమక్షంలో బాధ్యతలు స్వీకరించినట్లు ఉన్నత శ్రేణి కార్యదర్శి ఆర్. మల్లేశం తెలిపారు.

# మత సామరస్యానికి నిలువెత్తు నిదర్శనం.. భీరన్న గుడికి లక్ష రూపాయల విరాళం అందించిన జలీల్‌కు ఘన సన్మానం



**నెన్నెల్, జూన్ 3 (జనం సాక్షి)**నెన్నెల: మండలంలోని కొత్తూరులో మత సామరస్యం మరోసారి వెల్లివిరిసింది. గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు, మైనార్టీ నాయకుడు మహమ్మద్ జలీల్ భీరన్న గుడి నిర్మాణం కోసం లక్ష రూపాయల విరాళం అందించగా, భీరన్న పెద్ద పండుగ సందర్భంగా కొత్తూరు కుర్మ సంఘం సభ్యులు ఆయనను ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు.
గుడి నిర్మాణం ప్రారంభ దశలోనే జలీల్ అందించిన ఆర్థిక సహాయం నిర్మాణ పనులకు ఎంతో ఉపయోగపడిందని కుర్మ సంఘం పెద్దలు గుర్తు చేసుకున్నారు. మతాలకు అతీతంగా గ్రామ అభివృద్ధి, ఆధ్యాత్మిక కార్యక్రమాలకు సహకరిస్తూ జలీల్ ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. ఈ సందర్భంగా జలీల్ మాట్లాడుతూ, గ్రామ ప్రజల ఐక్యతకు ప్రతీకగా నిలిచిన భీరన్న గుడి నిర్మాణానికి తన వంతు సహాయం అందించడం ఆనందంగా ఉందన్నారు. సమాజంలో సోదరభావం, పరస్పర గౌరవం మరింత పెరగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కుర్మ సంఘం పెద్దలు, గ్రామ ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లును కేటాయించాలి

### బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ బడే నాగజ్యోతి

### తక్షణమే ప్రభుత్వం స్పందించాలని డిమాండ్



**మంగపేట, జూన్ 03(జనంసాక్షి)**ప్రమాదవశాత్తు ఇల్లు కాలిపోయి సర్వస్వం కోల్పోయిన బాధిత కుటుంబానికి ప్రభుత్వం తక్షణమే ఇందిరమ్మ ఇల్లు కేటాయించడంతో పాటు, తగిన ఆర్థిక సహాయం అందించి ఆదుకోవాలని బిఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీమతి బడే నాగజ్యోతి డిమాండ్ చేశారు. ములుగు జిల్లా మంగపేట మండలం మల్లూరు గ్రామానికి చెందిన కోడలి తిరుపతమ్మ ఇల్లు ఇటీవల ప్రమాదశాత్తు అగ్నిప్రమాదంలో పూర్తిగా కాలిపోయింది. ఈ విషయం తెలుసుకున్న బడే నాగజ్యోతి బుధవారం బాధిత కుటుంబాన్ని వారి స్వగృహం వద్ద పరామర్శించారు. ప్రమాదం జరిగిన తీరును అడిగి తెలుసుకుని, వారికి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబానికి బిఆర్ఎస్ పార్టీ తరఫున ఆమె తక్షణ ఆర్థిక సహాయాన్ని అందజేశారు. అగ్నిప్రమాదం కారణంగా ఒక పేద కుటుంబం నిలువ నీడ లేక రోడ్డున పడటం అత్యంత బాధాకరం అని ప్రభుత్వం స్పందించి బాధిత కుటుంబానికి తక్షణమే ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలి. అలాగే నష్టపరిహారం అందించి వారిని ఆదుకోవాలి అని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షుడు కుడుముల లక్ష్మీనారాయణ, మాజీ మండల ప్రధాన కార్యదర్శి గుండేటి రాజుయాదవ్, మల్లూరు దేవస్థాన మాజీ చైర్మన్ నూతిలకంటి ముకుందం, ఏటూరునాగారం మాజీ సర్పంచ్ ఈసం రాంమూర్తి, వీరితో పాటు బిఆర్ఎస్ జిల్లా నాయకులు కొమరం సిద్ధు, యూత్ నాయకులు గౌని రమేష్, ముప్పారాపు సందీప్, నాగ, ఏడుకొండలు, గౌరి శంకర్, మాజీ గ్రామ కమిటీ అధ్యక్షులు, బీఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు మరియు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నల్లగుంట పాఠశాలలో ఘనంగా బడిబాట కార్యక్రమం ప్రారంభం




**ములుగు/వెంకటాపూర్,జూన్03(జనం సాక్షి):**-ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా సోమవారం రోజున నల్లగుంట పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు కె.భాగ్యలక్ష్మీ ఆధ్వర్యంలో గ్రామ సభ నిర్వహించి, బడిబాట ప్రతిజ్ఞ చేసి,ర్యాలీ కూడా నిర్వహించడం జరిగింది.ఈ విద్యాసంవత్సరం నుండి ప్రత్యేక కోర్సుల ద్వారా తరగతులు కూడా నిర్వహించడం జరుగుతుందని,ఇంగ్లీష్ మీడియం లో విద్యార్థులకు తరగతులు నిర్వహించడం జరుగుతుందని,గ్రామములోని బడి ఈడు పిల్లలందరినీ ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించాలని,తల్లిదండ్రులు,గ్రామ యువత సహకరించి పాఠశాల అభివృద్ధికి సహకరించాలని కోరడం జరిగింది.ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందించబడుతుంది.ప్రభుత్వం అందచేస్తున్న ప్రోత్సాహకాలను సద్వినియోగం చేసుకోవాలని తల్లిదండ్రులకు అవగాహన కల్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ భూక్యా శ్రీదేవి శంకర్ నాయక్,కార్యదర్శి శ్రీనివాస్,ఉపాధ్యాయులు,వార్డు మెంబర్లు,అంగన్వాడీ టీచర్లు, విద్యార్థులు, తల్లిదండ్రు లు, గ్రామస్థులు పాల్గొనడం జరిగింది.

## నేరాల అదుపుకు సిసి కెమెరాల పాత్ర కీలకం

### ఏసీపీ కిరణ్ కుమార్



**రామకృష్ణాపూర్, జూన్ 03 (జనం సాక్షి):**నేరాలను అదుపు చేయడానికి సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయని బెల్లంపల్లి ఏసిపి కిరణ్ కుమార్ అన్నారు. మున్సిపాలిటీ, పోలీస్ శాఖలు సంయుక్తంగా పోలీస్ స్టేషన్ పరిధిలో 59 కెమెరాలను ఏర్పాటు చేసిన సందర్భంగా ఆ శాఖలను ఎసిపి కిరణ్ కుమార్ అభినందించారు. అనంతరం పోలీస్ స్టేషన్ లో బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పట్టణంలోని పలు కాలనీలు,ప్రధాన కూడళ్ళు, రహదారులపై, కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగిందని ప్రతి కెమెరా పోలీస్ స్టేషన్ కి అనుసంధానంగా ఉంటుందన్నారు. పోలీస్ అధికారి ఎప్పటికప్పుడు పోలీస్ స్టేషన్ లో కెమెరాలను పర్యవేక్షించడం ద్వారా ట్రాఫిక్ సమస్యలు, నేరాల నియంత్రణ, ఇతర సమస్యలను పరిష్కరించడం సులభతరం అవుతుందని పేర్కొన్నారు. కెమెరాల ఏర్పాటుకు కృషిచేసిన మందమర్రి సిఐ రమేష్, పట్టణ ఎస్సై శ్రీధర్ లను ప్రత్యేకంగా అభినందించారు.

# ప్రభుత్వ విద్యా సంస్థలలో ప్రవేశాలు పెంచాలి

### పాఠశాల విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణా



**కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి, జూన్ 03(జనంసాక్షి ):** ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాలలు, పాలిటెక్నిక్, డిగ్రీ కళాశాలలలో విద్యార్థుల ప్రవేశాలు కేంద్రాలని పాఠశాల విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణా అన్నారు. బుధవారం హైదరాబాద్ నుండి ఉన్నత విద్యాశాఖ కార్యదర్శి దేవసేన, ఇతర అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, విద్యాశాఖ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యాశాఖ కార్యదర్శి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్, పాలిటెక్నిక్ కళాశాలలు, డిగ్రీ కళాశాలలో 100 శాతం సీట్ల భర్తీకి చర్యలు తీసుకోవాలని తెలిపారు. 2026-27 విద్యా సంవత్సరానికి గాను ప్రభుత్వ విద్యా సంస్థలలో ఉపాధ్యాయుల అవకాశాలు ఉన్న కోర్సులను ప్రారంభించడం జరిగిందని తెలిపారు. అధికారులు ప్రభుత్వ కళాశాలలు బలోపేతం కొరకు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ కె.హరిత, జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) యువరాజ్ మర్మాట్ తో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రభుత్వ పాఠశాలల బలోపేతం కొరకు చర్యలు తీసుకుంటున్నామని, విద్యార్థుల సంఖ్య 100 శాతం ఉండేలా ఉపాధ్యాయుల సమన్వయంతో కృషి చేస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలలో మౌలిక వసతుల కల్పన, విద్యాధికారులతో సమీక్ష, బడి బాట కార్యక్రమాల ద్వారా విద్యార్థుల నమోదు పెంపొందించే దిశగా కృషి చేస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం పాఠశాలలలో విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు పోషక విలువలు కలిగిన రుచికరమైన మధ్యాహ్న భోజనం అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారులు, మాధ్యమిక విద్యాశాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళల ఆర్థిక సాధికారతకు మరో ముందడుగు

### మడికొండలో జిల్లా మహిళా సమాఖ్య పెట్రోల్ బంక్‌కు శంకుస్థాపన



**హనుమకొండ ప్రతినిధి జూన్ 3 (జనం సాక్షి)** :హనుమకొండ జిల్లా మడికొండ మహిళా ప్రాంగణంలో డీఆర్డీఏ, సెర్ప్ ఆధ్వర్యంలో రూ.1.50 కోట్ల వ్యయంతో నిర్మించనున్న జిల్లా మహిళా సమాఖ్య పెట్రోల్ బంక్‌కు వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య, వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్. నాగరాజు, కుడా చైర్మన్ ఇనగాల వెంకటరామిరెడ్డి, జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్ కలిసి శంకుస్థాపన చేశారు.వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ మహిళల ఆర్థిక స్వావలంబన సమాజాభివృద్ధికి కీలకమని పేర్కొన్నారు. మహిళా సంఘాల ద్వారా వివిధ రంగాల్లో విజయవంతంగా కార్యకలాపాలు నిర్వహిస్తున్న మహిళలు, పెట్రోల్ బంక్ నిర్వహణలోనూ ఆదర్శంగా నిలుస్తారని అన్నారు. ప్రభుత్వం మహిళలను లబ్ధిదారులుగానే కాకుండా యజమానులుగా తీర్చిదిద్దే దిశగా కృషి చేస్తోందని తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కె.ఆర్.నాగరాజు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం మహిళల ఆర్థిక సాధికారతకు ప్రాధాన్యతనిస్తూ, మహిళలను స్వయం ఉపాధి రంగాల్లో ముందుకు తీసుకెళ్లేలా ప్రత్యేక చర్యలు చేపడుతోందన్నారు. మహిళలు అవకాశాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా మరింత బలోపేతం కావాలని పిలుపునిచ్చారు.జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్ మాట్లాడుతూ మహిళా సంఘాల ఆదాయ వనరుల విస్తరణకు ఈ పెట్రోల్ బంక్ దోహద పడుతుందని, మహిళల ఆర్థికాభివృద్ధికి ఇది ఒక కీలక మైలురాయిగా నిలుస్తుందని అన్నారు.ఈ సందర్భంగా ఐనవోలు ఫార్మర్స్ ప్రొడ్యూసింగ్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో చేపడుతున్న కార్యకలాపాలకు సంబంధించి మహిళా సభ్యులకు ఆర్థిక సహాయ చెక్కులను వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్. నాగరాజు, జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్ సంయుక్తంగా అందజేశారు. మహిళలు వ్యవసాయ అనుబంధ రంగాల్లో మరింత ముందుకు సాగి ఆర్థికంగా బలోపేతం కావాలని వారు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో డీఆర్డీఓ శ్రీనివాస్, బీపీసీఎల్ ఎండి సుధీర్, ఐకేపీ రీజినల్ కోఆర్డినేటర్లు, ప్రజాప్రతినిధులు, అధికారులు, ఐకేపీ సిబ్బంది, స్వయం సహాయక సంఘాల మహిళలు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## వరంగల్ ఆర్టీఓగా బాధ్యతలు చేపట్టిన రంగారావు



**వరంగల్ ఈస్ట్, జూన్ 03 (జనం సాక్షి)** వరంగల్ జిల్లా రవాణా శాఖ అధికారిగా పి రంగారావు బుధవారం నూతనంగా బాధ్యతలు చేపట్టారు. పెద్దపల్లి జిల్లా రవాణా శాఖ అధికారిగా విధులు నిర్వహించిన రంగారావు బదిలీ పై వరంగల్ జిల్లా రవాణా శాఖ అధికారిగా వచ్చారు. గతంలో కొంతకాలం ఇక్కడే జిల్లా రవాణా శాఖ అధికారిగా పనిచేసిన రంగారావు పెద్దపల్లికి వెళ్లి తిరిగి మళ్లీ ఇక్కడికే వచ్చారు. ఇంతకాలం ఇంచార్జ్ జిల్లా రవాణా శాఖ అధికారిగా పనిచేసిన మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ శోభన్ బాబు ఇదే కార్యాలయంలో మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ గా విధులు నిర్వహిస్తారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన జిల్లా రవాణా శాఖ అధికారి రంగారావును కార్యాలయ సిబ్బంది మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకేలు అందించి శుభాకాంక్షలు తెలిపారు.

## డిపెండెంట్ లకు వెంటనే జాబ్ ఉత్తర్వులు అందించాలి

**శ్రీరాంపూర్(జనంసాక్షి)**: సింగరేణిలో మెడికల్ ఫిట్ అయిన డిపెండెంట్ లకు వెంటనే జాబ్ ఉత్తర్వులు అందించాలని ఏఐటియుసి రాష్ట్ర అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య డిమాండ్ చేశారు. బుధవారం యూనియన్ ఆధ్వర్యంలో శ్రీరాంపూర్ జనరల్ మేనేజర్ కార్యాలయం వద్ద ధర్నాను నిర్వహించి జనరల్ మేనేజర్ కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సీతారామయ్య మాట్లాడుతూ సింగరేణిలో డిపెండెంట్ లు మెడికల్ ఫిట్ అయి నేటికీ దాదాపు సంవత్సర కాలం గడుస్తున్న యాజమాన్యం రాజకీయ జోక్యం వల్ల నేటికీ వారికి ఉత్తర్వులు జారీ చేయడం లేదని విమర్శించారు. దీనివల్ల వారు ఆర్థికంగా ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.మెడికల్ ఫిట్ అయిన డిపెండెంట్ లు 400 పై చిలుకు ఉన్నప్పటికీ నేటికీ వారి పోస్టింగ్లు పెండింగ్ లో పెట్టడం యాజమాన్యం వైఫల్యానికి నిదర్శమని మండిపడ్డారు .యాజమాన్యం స్పందించి మెడికల్ ఫిట్ అయిన డిపెండెంట్లకు ఉత్తర్వులు వెంటనే జారీ చేయాలని లేని పక్షంలో ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో యూనియన్ డిప్యూటీ ప్రధాన కార్యదర్శిలు కందికట్ల వీరభద్రయ్య,ముస్కే సమ్మయ్య,బ్రాంచ్ కార్యదర్శి ఎస్కే బాజీ సైదా,ఉపాధ్యక్షులు కొట్టే కిషన్‌ర్లా శ్వరరావు,రమేష్, డిపెండెంట్ లు పాల్గొన్నారు.



# ముఖ్యమంత్రి సభతో కాంగ్రెస్ శ్రేణుల్లో జోష్

**కాసిపేట జూన్ 3 (జనం సాక్షి ) :** సీఎం రేవంత్ రెడ్డి బహిరంగా సభ విజయవంతం కావడంతో కాంగ్రెస్ శ్రేణుల్లో కొత్త ఉత్సాహం నెలకొంది. ఓరియంట్ అదానీ సిమెంట్ కంపెనీ గుర్తింపు సంఘం అధ్యక్షుడు కొక్కిరాల సత్యపాల్ రావు నేతృత్వంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి వేముల కృష్ణ ఆధ్వర్యంలో కాసిపేట మండల నలుమూలల నుంచి పెద్ద ఎత్తున కాంగ్రెస్ కార్యకర్తలు, అభిమానులు సభా ప్రాంగణానికి తరలివెళ్లారు. సభ విజయవంతం కావడంతో కాంగ్రెస్ శ్రేణులు జోష్ నింపింది. స్థానిక ఏమ్మెల్యే గడ్డం వినోద్ నాయకత్వంలో 4 బస్సుల్లో జనాలు వెళ్లగా సత్యపాల్ రావు నాయకత్వంలో 34 బస్సులో 1500 మందితో భారీగా తరలి వెళ్లారు. ఈ సభ విజయవంతంతో కార్యకర్తలకు సత్యపాల్ రావు పట్ల నిబద్ధతను చాటుతూ సభను విజయవంతం చేశారు. సభకు వచ్చిన ప్రజలు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరుకావడం మండలంలో సత్యపాల్ రావు బలం మరోసారి నిరూపించినట్లు అయింది. సభ అనంతరం కార్యకర్తలు జై పి యస్ ఆర్ జై యస్ పి ఆర్, జై కాంగ్రెస్ అంటు ఉత్సాహంగా నినాదాలు చేస్తూ కాంగ్రెస్ శ్రేణుల్లో ఉత్సాహం నింపింది. మండలంలో సత్యపాల్ రావు బలం రోజు రోజుకూ పెరుగుతోందని విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తంచేస్తున్నారు. అదానీ ఓరియంట్ సిమెంట్ కంపెనీ గుర్తింపు సంఘం ఎన్నికలో మంత్రి, ఇద్దరు ఏమ్మెల్యేలు మద్దతు ఇచ్చిన సత్యపాల్ రావు ఘన విజయాన్ని అందించారు. ఈ విజయం ఉత్సాహం నడుమ మండలం లోని 22 పంచాయతీ ఎన్నికల్లో కూడా ఏమ్మెల్యే బలపర్చిన అభ్యర్థుల కంటే అధికంగా 9 చోట్ల విజయం సాధించారు. మరో



స్వతంత్ర సర్పంచి కూడా సత్యపాల్ రావు నాయకత్వంలో చేరి, మరింత బలం చేరినట్లు అయింది. ఇదే జోష్ తో సత్యపాల్ రావు క్యాడర్ పల్లె పల్లెనా బలోపేతం చెందుతుంది. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపు లక్ష్యంగా అడుగులు వేస్తున్నట్లు సమాచారం..

## గంపలపల్లిలో 'ఖేత్ బచావో అభియాన్' కార్యక్రమం



**తాండూర్, జూన్ 03 (జనం సాక్షి) :** తాండూర్ మండలం గంపలపల్లి లో ఖేత్ బచావో అభియాన్ కార్యక్రమం ద్వారా ఆరోగ్యకరమైన నేల శక్తివంతమైన రైతు సమృద్ధి భారతదేశం అనే కార్యక్రమం ద్వారా నేల ఆరోగ్యం పై అవగాహన కల్పించడం మరియు స్సీ సబ్ ప్లాన్ ద్వారా రైతులకు కంది విత్తనాలు మరియు పి పి కిట్లు కేవీకే తరపున శాస్త్రవేత్తలు గంపలపల్లి గ్రామ రైతులు ఉచితంగా పంపిణీ చేశారు, ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి సురేఖ పాల్గొని వరి కొయ్యలను కాల్చడం ద్వారా కలిగే అనర్థాలు మరియు నేల ఆరోగ్యం పై అనేక అంశాలను వారు వివరించారు, ఈ కార్యక్రమం లో సహాయ వ్యవసాయ సంచాలకులు బెల్లంపల్లి రాజనరేందర్ కేవీకే శాస్త్రవేత్తలు మహేష్ సాద్వి మండల వ్యవసాయ అధికారి సుష్మ మరియు అసలాపూర్ గ్రామ సర్పంచ్ వ్యవసాయ విస్తీర్ణ అధికారి మౌనిక మరియు గంపలపల్లి గ్రామ రైతులు పాల్గొన్నారు.

## అందుబాటులో జీలుగు విత్తనాలు

**నల్లబెల్లి, జూన్ 03 (జనంసాక్షి):** మండలంలో జీలుగు విత్తనాలు అందుబాటులో ఉన్నాయని మండల వ్యవసాయ అధికారి బన్న రజిత బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 50% సబ్సిడీతో జీలుగు విత్తనాలను ప్రభుత్వం అందజేస్తుందని తెలిపారు. 30 కేజీల బ్యాగుకు రూ. 2452 చెల్లించాలన్నారు. జీలుగు విత్తనాలు కావలసిన రైతులు పట్టా పాస్ బుక్, ఆధార్ కార్డుతో మండల కేంద్రంలోని ఆగ్రోస్ సేవా కేంద్రంలో తీసుకోవాలని రైతులకు సూచించారు.



## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఉచిత పాఠ్యపుస్తకాల పంపిణీ

**దిలావర్పూర్, జూన్ 3, (జనం సాక్షి):** మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం రోజున ప్రథమ, ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు తెలంగాణ ప్రభుత్వం సరఫరా చేసిన ఉచిత పాఠ్యపుస్తకాలను అందించడం జరిగింది. కళాశాలలో మొదటి సంవత్సరంలో అడ్మిషన్ ప్రక్రియ కొనసాగు తుందని, కళాశాలలో నాణ్యమైన ఉన్నత ప్రమాణాలతో అనుభవజ్ఞులైన అధ్యాప కుల చేత ఉచిత విద్యను అందించడానికి కళాశాల సిద్ధంగా ఉందని ఈ అవకాశాన్ని ఉమ్మడి దిలావర్ పూర్ మండలంలోని పదవ తరగతి ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులు ఉపయోగించుకోవాలని ప్రిన్సిపల్ కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ పి.సుదర్శన్ ఏజీఎంసి రామారావు , ఇంచార్జ్ లైబ్రేరియన్ విష్ణువర్ధన్, అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉద్యమకారులకు ఇచ్చిన హామీని అమలు చేయాలి

- ఉద్యమకారులను స్వతంత్ర సమరయోధులుగా గుర్తించాలి
- తెలంగాణ ఉద్యమ కారుల సంఘం జిల్లా అధ్యక్షులు అజ్మీర బాబూరావు



**కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి, జూన్ 03(జనంసాక్షి ):** తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జరిగిన మలిదశ ఉద్యమంలో పాల్గొని జైలుకు వెళ్లిన ఉద్యమకారుల( అజ్మీర బాబూరావు,బోగే ఉపేందర్,కోట రాజయ్య, దుర్గం రవీందర్,సొగల వామన్)రెబ్బెన మండలం గోలేటి గ్రామంలోని గ్రామ సర్పంచ్,ఉద్యమ కారుల సంఘం కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా అధ్యక్షుడు అజ్మేర బాబూరావు ఆధ్వర్యంలో సన్మానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా అజ్మేర బాబూరావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జైలుకు వెళ్లిన ఉద్యమకాలను ప్రభుత్వం ఆదుకోవాలని అన్నారు. అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉద్యమాన్ని అణిచివేసేందుకు కుట్రలో భాగంగా అక్రమ కేసులు వ్యక్తి జైలుకు పంపించడం జరిగిందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఉద్యమకాలను పెన్షన్,భూమి,ఇందిరమ్మ ఇల్లు,ఇచ్చి ఆదుకోవాలని, అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ దుర్గం తిరుపతి, బీ అర్ ఎస్ పట్టణ అధ్యక్షుడు పంబాల శ్రీనివాస్,నాయకులు అరుణ్, సాంబగౌడ్, పంచాయితీ కార్యదర్శి రవీందర్,కారోబారి సుధాకర్, ప్రదీప్, గోరుసింగ్ తో పాటూ తదితరులు పాల్గొన్నారు.

## పోలీసులను సన్మానించిన రామాలయ చైర్మన్ జనగాం సాంబయ్య



**ఆత్మకూరు, జూన్ 3 (జనం సాక్షి):** ఆత్మకూరు మండలం గూడెప్పాడు గ్రామంలో గత పది రోజుల క్రితం ఆలయంలో జరిగిన దొంగతనం కేసును 24 ఘంటలలేపే ఛేదించడంలో అద్భుతంగా పనిచేసినందుకు గాను, గూడెప్పాడు శ్రీ రామలయం ఆలయ ఛైర్మన్ సాంబయ్య, వైస్-ఛైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, పోలీసులను ఆలయ అర్చకులను బుధవారం రోజు సన్మానించారు.వారం క్రితం జరిగిన ఆలయ నేరాన్ని ఆత్మకూరు పోలీసులు విజయవంతంగా ఛేదించారు. మరో రాష్ట్రానికి చెందిన నిందితులను అరెస్టు చేసి, రూ. 2.35 లక్షల విలువైన దొంగసొత్తును స్వాధీనం చేసుకుని, నిందితులను కోర్టులో హాజరుపరచగా, వారికి జ్యుడీషియల్ కస్టడీ విధించారు.

## ఈజీఎస్ కూలీలకు మజ్జిగ ప్యాకెట్ల పంపిణీ

**కాటారం, జూన్ 03, (జనం సాక్షి):** కాటారం మండలం శంకరంపల్లి లో ఉపాధి కూలీలకు గ్రామ సర్పంచి అజ్మీర కిషన్ నాయక్ మజ్జిగ ప్యాకెట్ పంపిణీ చేశారు. గ్రామంలో చెరువులో సుమారు వందమంది కూలీలు పూడికతీత పనులను చేపట్టారు, గత వారం రోజుల నుంచి ఎండ తీవ్రత ఎక్కువ ఉన్నా నేపథ్యంలో కూలీలు వడదెబ్బ కు గురికాకుండా ఉండేందుకు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేసినట్లు తెలిపారు. పనులు చేస్తున్న కూలీలకు కొంత ఉపశమనంగా ఉంటుందని అన్నారు. ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కూలీలకు సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ సంతోష్, తదితరులు పాల్గొన్నారు.



## విద్యారంగంలో మతోన్మాద విధానాలకు వ్యతిరేకంగా విద్యార్థులు ఉద్యమించాలి

**ఘనంగా ప్రారంభమైన ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర శిక్షణా తరగతులు**

**నీట్ లీకేజీ, సీబీఎస్ఈ మూల్యాంకన గందరగోళంపై కేంద్ర విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయాలి: ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి టి. నాగరాజు**




**గోవిందరావుపేట, జూన్ 3 (జనం సాక్షి) :** భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) తెలంగాణ రాష్ట్ర స్థాయి శిక్షణా తరగతులు ములుగు జిల్లా గోవింద్రావుపేటలోని పీఎస్ఏఆర్ గార్డెన్స్‌లో మంగళవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎస్. రజనీకాంత్ అధ్యక్షత వహించారు. శిక్షణా తరగతులను ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఎస్ఎఫ్ఐ పూర్వ రాష్ట్ర అధ్యక్షుడు ఎస్. వీరయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా వీరయ్య మాట్లాడుతూ దేశంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యారంగంలో మతోన్మాద, విభజనాత్మక విధానాలు పెరిగాయని, శాస్త్రీయ దృక్పథం, ప్రజాస్వామ్య విలువలను పరిరక్షించేందుకు విద్యార్థులు ముందుండి పోరాడాలని పిలుపునిచ్చారు. ఎస్ఎఫ్ఐ పూర్వ రాష్ట్ర కార్యదర్శి బీరెడ్డి సాంబశివ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో విద్యారంగ సమస్యలపై నిరంతరం పోరాటాలు నిర్వహిస్తున్న విద్యార్థి సంఘం ఎస్ఎఫ్ఐ మాత్రమేనని అన్నారు. గోవింద్రావుపేటలో నిర్వహిస్తున్న ఈ శిక్షణా తరగతులు రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థి ఉద్యమాలకు కొత్త స్ఫూర్తిని అందించాలని ఆకాంక్షించారు.యూటీఎఫ్ ములుగు జిల్లా కార్యదర్శి రెడ్డి వాసుదేవ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు కేవలం పాఠ్యపుస్తకాలకు పరిమితం కాకుండా సమాజాన్ని అధ్యయనం చేయాలని, సామాజిక బాధ్యతతో ప్రజలకు నాయకత్వం వహించే వ్యక్తులుగా ఎదగాలని సూచించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి టి. నాగరాజు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా విద్యారంగం తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొంటోందని అన్నారు. నీట్ పరీక్ష పేపర్ లీకేజీలు, సీబీఎస్ఈ ఆన్-స్క్రీన్ మూల్యాంకన విధానంలో తలెత్తిన గందరగోళం, విద్యార్థుల భవిష్యత్తుతో జరుగుతున్న నిర్లక్ష్యానికి కేంద్ర ప్రభుత్వం బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. ఈ శిక్షణా తరగతుల్లో రాష్ట్ర ఉపాధ్యక్షులు దామెర కిరణ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు జి. శ్రీకాంత్, ములుగు జిల్లా అధ్యక్షులు జాగటి రవితేజ, జిల్లా కార్యదర్శి టి.ఎల్.రవి, రాష్ట్రవ్యాప్తంగా వివిధ జిల్లాల నుంచి వచ్చిన ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు బాలు,చందు, రాకేష్,భాను ప్రకాష్,రాజు,జీవన్ , అరుణ్ సతీష్ కార్యకర్తలు పాల్గొన్నారు. విద్యారంగ సమస్యలు, సమకాలీన రాజకీయ-ఆర్థిక పరిణామాలు, విద్యార్థి ఉద్యమాల చరిత్ర, సంస్థాగత నిర్మాణం వంటి అంశాలపై తరగతులు నిర్వహించనున్నట్లు తెలిపారు.

## కారుకు గుడ్ బాయ్ చెప్పి కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు



**హనుమకొండ ప్రతినిధి జూన్ 3 (జనం సాక్షి) :** కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ సంక్షేమ పథకాలకు ఆకర్షితులై స్వచ్ఛందంగా పార్టీలోకి చేరుతున్నారు అని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు.బుధవారం హనుమకొండ భవాని నగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం యందు నడికూడ మండలం పులిగిల్ల గ్రామానికి చెందిన బిఆర్ఎస్ గ్రామ 6వ వార్డు మెంబర్ ఎర్ర సృజన కర్ణాకర్ పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. ఈ కార్యక్రమంలో నడికూడ కాంగ్రెస్ మండల అధ్యక్షులు పర్నేం మల్లారెడ్డి , జిల్లా సెక్రెటరీ ముక్కెర సురేష్, తదితరులు పాల్గొన్నారు.